


## కాన్వెంట్ స్కూల్‌లో ఘనంగా

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రయోగాలు

# సైన్స్ ఫెయిర్



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ హై స్కూల్ లో పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రదర్శించగా.. గైడ్ టీచర్లతో పాటు.. పాఠశాల ఉపాధ్యాయులకు,తోటి విద్యార్థుల తల్లిదండ్రులకు వారు తయారు చేసిన ప్రయోగాలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఆరె భాస్కర్,కరస్పాడెంట్ లిజాంటో,ప్రిన్సిపాల్ మరియా రోజ్, వైస్ ప్రిన్సిపల్ గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్





# తలమడుగులో బతుకమ్మ నిమజ్జన వేడుకలు





మండలంలోని కజ్జర్ల, దేవాపూర్ గ్రామంలో శనివారం రాత్రి బతుకమ్మ నిమజ్జల వేడుకలను ఘనంగా నిర్వహించారు.. మహిళలు బతుకమ్మలను వివిధ రంగుల పూలతో పేర్చి గౌరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు... గ్రామంలో పలు వీధుల గుండా బతుకమ్మలతో శోభాయాత్ర నిర్వహించి సమీప వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

-శెనార్తి మీడియా, తలమడుగు:





**శాంతినగర్‌లో..**

ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ బతుకమ్మ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. మహిళలు బతుకమ్మ లను పేర్చి పూజ నిర్వహించారు... సమీప వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

శెనార్తి మీడియా, ఆదిలాబాద్




## విద్యార్థులకు

# సైన్స్‌పై అవగాహన

### ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ లో నిర్వహణ

ఆదిలాబాద్ జిల్లా మావల ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ లో సైన్స్ అండ్ టెక్నాలజీ,ఏఐ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన," సమినార్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైన్స్ అధికారి ఆరే భాస్కర్ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీపై దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవీదాస్,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్





# మూడు కులాలకు అన్యాయం జరుగుతోంది

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే



వాల్మీకి,కైతీ లభాన,మాలీ (బారే) మూడు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చకుండానే 10 శాతం గిరిజన రిజర్వేషన్లను ప్రభుత్వం అమలు చేస్తుందని, మూడు కులాలకు తీరని అన్యాయం జరగుతుందని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్య క్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మాట్లాడారు.మూడు కులాలను కలిపి 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉండగా వాటిని పక్కన పెట్టి అమలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.ఈ సమావేశంలో సాంబన్న షిండే,సురేశ్,మురళీధర్, ధనంజయ్,భాస్క ర్, రాములు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్